# "ఈ మార్పు (కా) రావాలి"

-పూడిపెద్ది నీలవేణి

"అమ్మగోరూ! ఓ సత్తెవతమ్మగోరూ! ఏమిటే నా తీసుకుంతారేటి?" బేగిరండమ్మా"!

నెత్తిమీద కూరల తట్ట బరువుతో వీధి గుమ్మంలో నుంచుని కేకలేస్తోంది దేముడమ్మ.

## చుక్కలు

లెక్కకు / మించిన చుక్కలు
ఆకాశంలో / కనుమరుగైనాయి
వస్తువుల ధరలే / కనిపిస్తున్నాయి.
నింగి కెగిసిన / ధరలతో
ఇమడలేక / చుక్కలన్నీ
నేలకు దిగాయి.

## పెయిన్ ఫోన్

హెవీ / బిల్
పెయిన్ / సెల్‌ఫోన్

## బ్రహ్మ

నేతల
బతుకు
రాతల
బ్రహ్మలు
ఓటర్లు

## వెన్నెల

చంద్రుడికి
చిల్లి పడింది
వెన్నెల
భూమిపై
వొలికింది.

## పడిగాపులు

పండించిన / వడ్లు కొనమని
మార్కెట్‌లో / నిరీక్షణ
బియ్యం కోసం / రేషన్‌షాపు వద్ద
పడిగాపులు

-పత్తి శివప్రసాద్

"ఆ ఆ వస్తున్నానే తల్లీ! ఏంటా హడావుడీ! యింతకీ ఏం తెచ్చావ్?"

పైట చెంగుతో చేతులు తుడుచుకుంటూ వచ్చింది సత్యవతి

"ఏటంటమ్మగోరూ! కూరగాయలు మాసెడ్డ పిరెంగున్నాయండి. కాసిన్ని బెండకాయలూ, ఒంకాయలూ, చేమదుంపలూ, మాటీలు తెచ్చినానండి! మీర్రండి బేగ! నా కవతల ఏలయిపోతన్నాది!" బుట్ట దింపుతూ అంది దేముడమ్మ.

"ఏంటా హడావుడీ! ఏం మేటీక్కానివెళ్తావా"? అంది అప్పుడే పక్కింట్లోంచి కూరగాయల కోసం వచ్చిన సరస్వతి.

"అదేటి కాదండీ! మా కుర్రదొచ్చి వున్నాది కదా? ఏవో నాలుగు సరుకు యింద కాడ పడేత్తే, కాస్త గంజి కాచి వుంచుతాది! అటుండీ నే బేగి సంత కెల్లిపోవాల!" తక్కెడలో కూరగాయలు తూచుతూ అంది.

"ఎప్పుడొచ్చిందే మీ అమ్మాయి?" అంది కూరగాయ లెంచుతూ అప్పుడే అక్కడి కొచ్చిన వహీదా!

"ఆషాఢం కదూ"! అందుకే వచ్చుంటుంది!" అంది తక్కెడలో బెండకాయలు వేస్తూ సరస్వతి.

"అవునమ్మగోరూ, ఆసాడం అనే ఆళ్ళయ్య ఎల్లి తెచ్చినాడు. ఈనెలా నాక్కాస్త ఆసరాగా వుంటాది"! కూరలు త్రాసులోంచి తీస్తూ అంది దేముడమ్మ.

"అవునవును! ఆషాఢం వచ్చేస్తుంది కదూ! మా అమ్మాయీ వస్తుంది ఇవాళో, రేపో, మా అక్కని బ్రతిమాలేను దాన్ని తీసుకురమ్మని ఈ పిల్లల్తో నాక్కుదరదని"! కూరల గంప దేముడమ్మ నెత్తికెత్తుతూ అంది సరస్వతి.

"ఏం ఆసాడవో! ఏటోనమ్మగోరూ! ఈ నెల్లాల్లూ నాకాడ వుంటాదనే కాని తిరిగి ఎల్లేటప్పుడు ఏదో కొనియ్యాలి! మనసూరికే గందరగోళం అయిపోతన్నాది! ఆ ఏలకి ఏదో తోవ సూపిత్తాల్లెండి బగమంతుడు! వత్తానమ్మా పొద్దెక్కిపోనాది! నెత్తిమీద బరువుతో భారంగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయింది దేముడమ్మ.

"అందరికీ వుంటాయ్ సమస్యలు! ఎంత ఫేనుకి అంతే గాలి మరి!" బుట్టలోకి కూరలు వేస్తూ అంది సత్యవతి.

"వాళ్ల పిల్లలూ, తల్లులూ అంతా కష్టపడతారు! మనలా కాదు వాళ్ళు!" జీవిత సత్యాన్ని చెప్పింది సరస్వతి వీధి గేటు వేసి లోపలి కెళుతూ.

○○○

ఆ కాలనీ కంతటికీ వాడుకగా కూరగాయలిస్తుంది దేముడమ్మ.

ఆమె ఆ వీధికో మంచి బంధువు. దానికి ముగ్గురు పిల్లలు. భర్త రిక్షా తోల్తాడు. పెద్ద పిల్లకి పెళ్లి చేసింది! తమ్ముడికే యిచ్చింది కాని అల్లుడు అంటే దశమ గ్రహం కదా! అలా పండుగలకీ, పబ్బాలకీ ఏదో ముట్ట చెప్పాలి మరి! మిగతా పిల్లలిద్దరూ చదువుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వం వెనుక బడ్డవాళ్లకి బాగానే సదుపాయాలు చేస్తోంది. అల్లుడు కూడా రిక్షా నడుపుతాడు. పెళ్లికి బాగానే ఖర్చు అయింది. ఏ స్థాయిలోనైనా అల్లుడంటే అంతే మరి!

దేముడమ్మ మాటలు తల్చుకునే సరికి 'అల్లుడు' గుర్తుకొచ్చేడు సరస్వతికి. అమ్మాయొస్తుందని సంబరమే కాని, తీరా వెళ్లే సమయానికి అమ్మాయి ఏం కోరుతుందో అల్లుడి తరఫున! చెప్పి పంపివుంటాడు కదా! శ్రావణ మాసంలో అమ్మాయితో పాటు, అల్లుడికీ సమర్పించుకోవాలి మరి! అది వాళ్ల లాంఛనం (ట) అవును! యిచ్చే వాళ్లుంటే పుచ్చుకునేందుకు ఎన్నయినా వుంటాయి లాంఛనాలు! పిల్లికి చెలగాటం అంటే యిదే మరి! పెద్దమ్మాయి పెళ్లి, ఆ హడావుడి, ఖర్చులు సర్దుకోకుండానే, సీమంతం బాలసారె యిలా ప్రతి సంవత్సర ఏదేదో అదనపు ఖర్చు. ఆ అప్పులు యింకా తీరనే లేదు. ఇదిగో దీని పెళ్లి! మళ్లీ ఆషాఢం, శ్రావణం అంటూ మరో ఖర్చు! పిల్లాడిని ఇంజనీరింగులో జాయిన్ చెయ్యాలి. ఈ సముద్ర కెరటాలిలా సాగుతూనే వుంటాయి. ఆలోచనలూ అంతే!" ఒక వేడి నిట్టూర్పు విడిచింది సరస్వతి.

○○○

సత్యమూర్తి, సరస్వతులకి ముగ్గురు సంతానం. మధ్య తరగతి కుటుంబం. సరస్వతికి అన్ని లాంఛనాలూ యథాతథంగా జరగాలని అంటుంది. సత్యమూర్తి ఆర్థిక స్థోమత అంతంత మాత్రం అయినా కుటుంబంలో ఏలోటూ రాకుండా యీదు కొస్తున్నాడు సంసార సాగరాన్ని. అయినా తలకి మించిన భారం తట్టుకోవడం కష్టమే మరి! ఇప్పుడు రెండో అమ్మాయిని అత్తారింటికి పంపేటప్పుడు బోలెడు ఖర్చు. ముందున్న ఖర్చులు పెనుభూతాల్లా భయపెడుతున్నాయ్ సత్యమూర్తిని.

## భాష

భావోద్వేగానికి సహచరి
భావగమనానికి రహదారి
చైతన్యానికి ప్రతిబింబం
అక్షరజ్యోతికి ఆలవాలం
మదిలో పెల్లుబికే ఆలోచనలకు ఆచరణ
నిఖిల జగతి పయనానికి ప్రేరేపణ!
ప్రపంచ పురోగతికి శ్వాస
గతం వర్తమానం భవిష్యత్తుకు ఆశ
భాష
ఊహకందని పదాలకు పదనిస!
గ్లోబల్ భూతమనే మూసలో
భాష సమాధి అవుతుంది
నిర్లక్ష్యం అనే నీడలో
భాష భవితవ్యాన్ని కోల్పోతుంది
భాష బాగోగులు చూసేవారు కరువై
వెక్కి వెక్కి ఏడుస్తుంది.
ప్రపంచ మార్కెట్‌లో
అమ్మకపు వస్తువుగా మార్చవద్దని ప్రార్థిస్తుంది.
సాంప్రదాయంగా వస్తున్న భాషను
వెర్రి సంస్కృతి చెరలో బందీగా
ప్రపంచం కీర్తించదగ్గ భాషా కెరటాన్ని
డాలర్ పోటీలకు బహుమతిగా
మార్చడం బాధను కలిగిస్తుంది
ఆత్మాభిమానం తనను తాను ఆత్మాహుతి
చేసుకుంటుంది.
భాషను బ్రతికించుకోవాలి
ప్రపంచీకరణ తెగుళ్ళ నుండి రక్షించుకోవాలి.
భాష మా సంస్కృతి
భాష మా ఆయుధం
భాష మా జీవితం
భాష మా సర్వస్వం
భాష మా కీర్తి
అచ్చతెలుగు భాషే మాకు ఆత్మసంతృప్తి.

-పైడిపల్లి చైతన్య

○○○

"ఏమండీ! మిమ్మల్నే! అమ్మాయిని అత్తారింటికి పంపే టైము దగ్గర పడుతోంది! ఏం నిర్ణయించేరు! హఠాత్తుగా సరస్వతి పేల్చిన బాంబుకి అదిరిపడ్డాడు సత్యమూర్తి, చేతిలో పేపరు జారికింద పడింది.

"చెయ్యడానికేం వుందీ! అడ్డమయిన గాడిదనీ అడుగుతున్నా! ఎక్కడా అప్పు పుట్టడం లేదు. తెచ్చింది తిరిగి అన్న టైముకి యిచ్చేస్తే పరపతి పుడుతుంది. కాని నా పరిస్థితి యిలా తగలడింది! "నిరాశ ధ్వనించింది సత్యమూర్తి మాటల్లో.

"పుట్టడం లేదూ.... అంటూ చేతులు ముడుచు క్కూర్చుంటే ఎలా కుదురుతుందండీ? చెయ్యాలి! ఏదో ఓటి చెయ్యాలి మరి!"

'ఆ, అలాగే లేవే! పుట్టడం అంటే పిల్లలు పుట్టడం అంత తేలికనుకున్నావా అప్పు పుట్టడం అంటే?" ఏదో ఓటి 'అంటే ఏవిటీ నీ ఉద్దేశం? ఎక్కడన్నా కన్నం వెయ్యాలి?' విసుగు ధ్వనించిందా మాటల్లో.

"కన్నం వేస్తారో! దోపిడీయే చేస్తారో! తప్పుతుందా పిల్లల్ని కన్నాక?"

"సర్లే నీ హిత బోధ బాగానే వుంది కాని, నే అలా వెళ్లొస్తా!"

చెప్పులు తొడుక్కుని బైటికి నడిచేడు సత్యమూర్తి.

"శుభం – తొందరగా వచ్చెయ్యండి! కనపడ్డ ప్రతి వాడికీ గీతోపదేశం చేస్తూ కూర్చోక, మళ్లీ నాకదో టెన్షనూ...." వీధి గుమ్మం వరకు వచ్చి అంది సరస్వతి.

"ఎక్కడో అక్కడ అప్పో, సప్పోచేసి ఈ గండం దాటాలి, మధ్య తరగతి బ్రతుకులిలాగే దినదినగండం, దీర్ఘాయువు" అని తెల్లారుతూ వుంటాయి. అటు పైకెక్కలేవా. ఇటు కిందకి దిగలేకా! స్థితిమంతులకి చింతలేదు– కూలి జనం అయితే కష్టపడి పనిచేసి డబ్బు విలువా, కాలం విలువా తెలుసుకుంటారు. వాళ్లకి శ్రమించడానికీ, కష్టించి ఆర్జించడానికీ నామోషీ వుండదు. ఆ విధంగా అవసరాలు తీర్చుకుంటారు. ఎటొచ్చీ ఈ మధ్య తరగతి మానవుడే. అటు కష్టించి ఆర్జించలేకా, ఇటు ఫాల్సు ప్రెస్టేజీతో నలిగి ఛస్తూ వుంటాడు!"

సత్యమూర్తి ఆలోచనలూ ఆయనతోనే నడుస్తున్నాయ్.

○○○

"ఏమే దేముడమ్మా! మీ పిల్ల వెళ్లిపోయిందా?" కూరలకి డబ్బులిస్తూ పలకరించింది సరస్వతి

"ఆ! ఎల్లిపోనాదండి! నిన్న పొద్దుగూకేక ఎల్లిపోనా రిద్దరూ! నాకేటో సెయ్యరుసు కున్నట్టున్నా ధమ్మగోరూ! కుర్రదుంటే ఆ పనీ, ఈ పనీ సేసిపెట్టేదండి – అయినా మన కోసం వుండి పోతారేటండీ! ఓ అయ్య సేతిలో ఎట్టాక అంతే మరి"! డబ్బులు చిక్కాల సంచి మొల్లో దోపుకుంటూ అంది దేముడమ్మ.

"అయితే పిల్లదాన్ని అంపకం పెట్టడానికి బాగానే ఖర్చు అయుంటుందే!" అంది కూరలు సజ్జలో కెత్తుతూ సరస్వతి

"అవునమ్మగోరూ! కుర్రది ఓ నెల్రోజులున్నాది కదాండి నాకాడ? అది రోజూ మాకింత కూడొండేసి, కూలి కెల్లిపోతూ వుండాదండి. బాగానే డబ్బులు కూడేసినాదండి! దానికి నచ్చిన సరుకులేవో కొనుక్కున్నా దండి – అదేనండి జడకి తగిలిత్తారు కదాండి "కిప్పులు' యింకేటేటో కొనుక్కున్నాదండి. నాకూ యిచ్చిందండి డబ్బులు! ఆటితోనే దానికి చీర జాకట్టు, నంగా, అల్లుడికి బట్టలు కొన్నానండి! కుర్రది సానా సంబరపడి పోనాదండి, ఏదో మానాటోళ్లు యిట్టాగే బరాయించు కోవాలమ్మగోరూ! మరి కరుసు పెట్టాలంటే ఎలా గొత్తాయండి! వత్తానమ్మ గోరూ, యింటి కాడ సానా పనున్నాది!" కూరల తట్ట నెత్తుకుని భారంగా అడుగు లేస్తూ వెళ్లిపోయింది దేముడమ్మ.

"ఈ కూలి జనాలే నయం! సమయానికి, సరైన అవసరం కోసం వీళ్ల ధనార్జన పాశ్చాత్య నాగరికతను గుర్తు తేవడం లేదూ? పాశ్చాత్యుల్ని అనుసరిస్తూ, అనుకరిస్తూ అసలు మన ఆచార వ్యవహారాలు, వేష ధారణ మరిచిపోయి, యిల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్న మధ్య తరగతికీ, అన్ని భోగాలూ అనుభవిస్తూ డబ్బంటే ఖాతరు చేయని "బడా బాబుల" కన్నా ఈ కూలి జనం ఆచరిస్తున్న, అవలంబిస్తున్న పద్ధతి ఆదర్శనీయం కదూ?"

"కూతుర్ని సాగనంపడానికి తన భర్త డబ్బు కోసం పడిన శ్రమ, దేముడమ్మ కూతుర్ని ఆమె అత్తింటికి పంపిన వైనం రెండూ బేరీజు వేసుకుంది సరస్వతి. మనం కూలి జనాన్నిచూసి చాలా నేర్చుకోవాలి. జీవితంలో పనికి రానివీ, మనని యిబ్బంది పెట్టేవే కాదు మనం అనుకరించవలసింది. దేముడమ్మ దగ్గర నేర్చుకున్న గుణపాఠం ఎంత చక్కనిది? ఇటువంటి జీవిత సత్యాన్నే మనం నేర్చుకోవాలి సుఖంగా, సంతోషంగా జీవించడానికి"!

బరువుగా నిట్టూర్చి యింట్లోకి కదిలింది సరస్వతి. ■